manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 191 | ఆదివారం | 29.12.2024




# దర్గాగా కబ్జా!

- నక్ష బాటలో పంట పొలాలు
- హైకోర్టు ఉత్తర్వులు భేఖాతర్
- రైతుల మధ్య ముదురుతున్న వివాదం
- విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు



2 లో


## అతివలకు.. ఆహ్వానం



**సంక్రాంతి** అంటే సరదాల పండుగ.. తెలుగువారి ఇండ్ల ముంగిళ్లలో ఆనందం నింపే వేడుక.. ఈ పర్వదినానికి అసలైన శోభ తెచ్చేది రంగవల్లులు.. ఆడపడుచులు తమ ప్రతిభను ఇంటి ముంగిళ్లలో ముగ్గులుగా వేసి రంగులు అద్ది ఈ పండుగను మరింత వైభవోపేతం చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి ఆడబిడ్డలకు 'మన చౌరాస్తా' దినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. మీ చేతుల్లో రూపుదిద్దుకున్న రంగవల్లులను ప్రచురించే అవకాశం కల్పిస్తోంది. మీరు వేసే, వేయబోయే ముగ్గుతో పాటు మీ పాస్ ఫొటో ఈ కింది నంబర్‌కు వాట్సప్‌లో పంపిస్తే మేం ప్రచురిస్తాం..

**సెల్ : 8555 800 812**

నోట్ : ముగ్గు తెల్లకాగితంపై స్పష్టంగా ఉండాలి.



3 లో

## ముస్తాబైన కొమురవెల్లి

www.manachourasta.com

General News

# దర్జాగా కబ్జా!




- నక్ష బాటలో పంట పొలాలు
- హైకోర్టు ఉత్తర్వులు భేఖాతర్
- రైతుల మధ్య ముదురుతున్న వివాదం
- విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు

**జనగామ, మన చౌరాస్తా :** పంట పొలాల మధ్య ఉన్న నక్ష బాటను కొందరు దర్జాగా కబ్జా చేసి.. వారికి అనుకూలంగా ఉన్న చోట కొత్త బాట వేశారు. అయితే కొత్త బాటతో నష్టపోయిన రైతులు హైకోర్టును ఆశ్రయించి ఉత్తర్వులను తెచ్చినా వాటి అమలు చేయడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అసలు కథ ఇది..

జనగామ మండలం అడవికేశ్వాపూర్, నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామాల శివారులో గల 70వ సర్వే నంబర్లో రెండు గ్రామాలను కలుపుతూ పంట పొలాల మధ్య ఓ దారి ఉండేది. ప్రభుత్వానికి సంబంధించిన ఈ నక్ష బాటను అడవికేశ్వాపూర్ పరిధిలోని కొందరు రైతులు ఆక్రమించారు. దీనిపై బొమ్మకూరు శివారుకు చెందిన రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సదరు ఆక్రమణదారులు మరో చోట దారి ఏర్పాటు చేశారు.ఈ విషయంపై బాధితుల్లో ఒకరైన బత్తిని తిరుపతి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో ఉన్న నక్ష బాటలోనే దారి తీయాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయినా పట్టించుకోకుండా కొందరు అక్రమార్కులు బొమ్మకూరు రిజర్వాయర్ పక్క నుంచి రాత్రికి రాత్రే జేసీబీ సాయంతో దారి తీశారు. దీని వల్ల మాదరబోయిన కనకయ్య, మాలోత్ కిషన్, యాట కుమార్ అనే రైతులు పంట పొలాలను కోల్పోయారు. దీని అడ్డుకోబోయిన కిషన్‌పై దాడి చేశారు. కొందరు అధికారులు, రాజకీయ నాయకుల అండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు.


రైతుల పొలాల్లోంచి అక్రమంగా వేసిన బాట

### సందర్శించిన అధికారులు..

హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో బాధిత రైతులు కొన్ని రోజుల కింద జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో శనివారం జనగామ, నర్మెట మండలాల రెవెన్యూ అధికారులు బాధితుల పంటపొలాలను సందర్శించి విచారణ చేపట్టారు. నక్ష బాట ఎక్కడుంది..? కొత్తగా ఎలా తీశారు..? అనే వివరాలు సేకరించారు. సేకరించిన నివేదికను పైఅధికారులకు అందిచనున్నట్టు వారు తెలిపారు.


పొలాలను పరిశీలించిన పోలీసులు, అధికారులు

#### అక్రమంగా బాట వేశారు

బొమ్మకూరు శివారు 70 సర్వే నంబర్‌లో నాకు ఎకరం భూమి ఉంది. ఈ సర్వే నంబర్‌లో ఎన్నో ఏళ్లుగా ఉన్న నక్ష బాటను కొందరు కబ్జా చేశారు. ఇప్పుడేమో నా భూమి నుంచి అక్రమంగా బాట వేశారు. అధికారులు నాకు న్యాయం చేయాలి.

*- యాట కుమార్, బాధిత రైతు*

#### కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలి

అడవికేశ్వాపూర్, బొమ్మకూరు శివారులో గతంలో నక్ష బాట ఉండేది. దానిని అడవికేశ్వాపూర్‌కు చెందిన కొందరు రైతులు కబ్జా చేసి పొలాలు చేశారు. బాటను పునరుద్ధరించాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దానిని అధికారులు అమలు చేయాలి.

*- మాలోతు కిషన్, బాధిత రైతు*



## డాక్టరేట్ సాధించిన కంచనపల్లి యువకుడు

**జనగామ, మన చౌరాస్తా :** చదువును నిజమైన సంపదగా భావించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించాడు. అతడి సంకల్పంతో రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయం చైర్ పర్సన్ చేతులమీదుగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామ యువకుడు. రసాయన శాస్త్రంలో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను పొందాడు. కంచనపల్లి గ్రామ పరిధిలోని దొన బండ(కమలాపురం)లో లడే మోతమ్మ, కొమురయ్య దంపతుల పెద్ద కుమారుడు డాక్టర్ లడే సోమాజీ కంచనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సుమారు 5కిలో మీటర్ల దూరం కాలినడకన వచ్చి 10వ తరగతి వరకు చదువుకున్నాడు. పార్ట్ టైం జాబ్ చేస్తూ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ కోర్సులో ఇంటర్మీడియట్ విద్యలో కళాశాలలో ప్రథమ స్థానం సాధించాడు. న్యూ గవర్నమెంట్ ఖైరతాబాద్ లో డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీలో వివాహం చేసుకొని కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ నుంచి రసాయన శాస్త్రం మాస్టర్స్ పూర్తిచేశారు. అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రంలో పిహెచ్ డి పూర్తి చేసి ఆవిశ్వవిద్యాలయం చైర్ పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ గాడియ చేతుల మీదుగా ఈనెల 21న డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో జివికె బయో, డాక్టర్ రెడ్డిస్ లేబరేటరీస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం చేస్తూ కష్టపడి చదివిన డాక్టర్ లడే సోమాజీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు.




## చోరీ కేసులో నిందితుడి అరెస్టు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి లో లలిత నివాసంలో ఇటీవల చోరీకి పాల్పడ్డ నిందితుడిని శనివారం పాలకుర్తి పోలీసులు అరెస్టు చేశారు. కేసు, అరెస్టు వివరాలను డిసిపి రాజమహేంద్ర నాయక్ మీడియాకు వెల్లడించారు. మండలంలోని వావిలాలకు చెందిన సాయికుమార్ చెడు వ్యసనాలతో చోరీలకు అలవాటు పడ్డాడు. లలిత నివాసంలో రాత్రి ఎవరూ లేని సమయం చూసి దొంగతనానికి పాల్పడ్డాడు. నగదు తో పాటు సుమారు నాలుగు లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను అపహరించుకుపోయాడు. అట్టి ఆభరణాలను నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్నమన్నారు. నిందితుడు గతంలో కూడా లింగాల ఘనపూర్, రాయపర్తి, కీసర, మేడిపల్లి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. ఫిబ్రవరిలో జైలుకు వెళ్లి సెప్టెంబర్లో బయటికి వచ్చాడని, అయినా మరల దొంగతనాలు చేస్తున్నాడన్నారు. ఏసీపీ వర్ధన్నపేట, స్పెషల్ టీం ని ఏర్పాటు చేసి నిందితుడిని పట్టు కోవడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ నిందితుడిని కోర్టుకు రిమాండ్ తరలించారు .



# ముస్తాబైన కొమురవెల్లి

## నేడు మల్లన్న కళ్యాణోత్సవం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలోని ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న కొమురవెల్లి మల్లన్న కళ్యాణ మహోత్సవం నేడు (ఆదివారం) దేవాలయ సమీపంలోని తోట బావి వద్ద ఉదయం 10:30 నిమిషములకు అంగరంగ వైభవంగా జరగనుంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.గొల్ల కేతమ్మ బలిజ మేడలమ్మలతో స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ గా జరిపేందుకు ఆలయ వర్గాలు ఏర్పాటు పూర్తి చేశాయి. స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం అర్చకుల బృందం లింగ బలిజ సమాజం నుండి పడిగన్న గారి వంశస్తులు, మహదేవుని వంశస్తుల వారి ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి రతి బియ్యాన్ని సేకరించిన అనంతరం గ్రామంలో ప్రతి ఇంటి నుండి రతి బియ్యాన్ని సేకరించి ఊరేగింపుగా వచ్చి బియ్యాన్ని ఆలయానికి చేర్చారు. స్వామివారి కల్యాణానికి వారణాసిలోని కాశీ మహాపీఠం నుండి శ్రీమద్ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురు డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్యా శివాచార్య భగవత్పాదులు శనివారం ఆలయానికి చేరుకుగా ఆలయ అర్చకులు స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు. కళ్యాణానికి సంబంధించి వెండి బంగారు ఆభరణాలను సిద్ధం చేయడం జరిగింది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవములో ఎలాంటి ఘటనలు సంభవించకుండా 361 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టారు. నలుగురు ఏసీపీల ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది నాలుగు సెక్టార్లుగా ఏర్పడి బందోబస్తు నిర్వహించనున్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు పట్టు వస్త్రాలు సమర్పించనుండగా కళ్యాణానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో పాటు రాష్ట్ర ప్రముఖులు హాజరు కానున్నారు.



# పద్మశాలి సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట, మన చౌరాస్తా : బచ్చన్నపేట పద్మ వంశీ పద్మశాలి సేవా సంఘంలో శ్రీశివ భక్త మార్కండేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట పద్మశాలి సేవా సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు మచ్చ నరేందర్, గౌరవ అధ్యక్షులు బేతి కృష్ణమూర్తి, మార్కండేయ దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్(2025) ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మచ్చ నగేష్ ,వేముల మురళి, శ్రీరామ్ శ్రీహరి, పెండెం నగేష్, ఆలయ అర్చకులు ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, గణపురం వెంకటేష్, మండల నవీన్ ఉపాధ్యక్షులు కుడికాల లక్ష్మణ్ ,గోలి బుచ్చి రాజు, వేముల సత్యనారాయణ, గణపురం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# 19వ రోజుకు చేరుకున్న దీక్షలు

**జనగామ , మన చౌరాస్తా :** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన కార్యక్రమం శనివారం నాటకి 19 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చ వరకు నిరసన కార్యక్రమాలకు కొనసాగిస్తామని ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్లని చీరలు, దుస్తులు ధరించి మోకాళ్లపై నిలబడే నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని నిరసన కార్యక్రమాలను కొనసాగించారు. తమను ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాడురూ రమేష్ ,ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్ ,జిల్లా బాధ్యులు గోరంట్ల యాదగిరి , వెంకటేశ్వర్లు , నరేష్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగం పెంచాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల పూర్తి వివరాలను సేకరించి, యాప్ లో సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి అలసత్వం వహించరాదని, అవసరమైన భూమి పత్రాలు, కరెంట్ బిల్లు, వంటి వాటిని సరైన విధంగా పరిశీలించి, ఇంటి చిత్రాలను స్పష్టంగా తీసి, సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్ లతో నిర్వహించిన గూగుల్ మీట్ ద్వారా వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో సర్వే నిదానంగా జరిగే గ్రామాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించుటకు, వారి కనీస జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ సర్వేను చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీవో రవీందర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వైద్య సేవలు విస్తృత పరచాలి

## డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో వైద్య సేవలను మరింతగా విస్తృత పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ వో మల్లికార్జునరావు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం ప్రధాన మీటింగ్ హాల్ లో జిల్లాలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఉప వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లు ఎంఎల్ హెచ్ పీలతో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై, ఆరోగ్య సూచికలపై డీఎంహెచ్ వో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సేవలను మరింతగా విస్తృత పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంఓలను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పీహెచ్ సీల్లో 100శాతం ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు. ఆన్లైన్ పోర్టల్ లలో అన్ని ఆరోగ్య సూచికల డేటాను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఏఎన్సీ రిజిస్ట్రేషన్లలో పెరుగుదల ఉండాలని, అలాగే రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేందుకు అన్ని సూచికలలో పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. పీహెచ్ సీలలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో ఉప వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, పి.హెచ్.సి. డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మన చౌరాస్తా
29.12.2024 ఆదివారం



ఒకప్పుడు రిపోర్టర్.. ఇప్పుడు

# గ్లామర్ డాల్

**సినిమా, మన చౌరాస్తా :** బాలీవుడ్ ఇండస్ట్రీలో గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేసింది. స్పెషల్ పాటలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. సల్మాన్ ఖాన్ వంటి స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. తాజాగా తలకిందులుగా వేలాడుతూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇంతకీ ఆ వయ్యారి ఎవరో తెలుసా.. తనే జాక్వెలిని ఫెర్నాండెజ్. శ్రీలంకకు చెందిన ఈ ముద్దుగుమ్మ భారతదేశంలో నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఓ రియాల్టీ షో ద్వారా ఇండియన్ ప్రేక్షకులకు దగ్గరైన ఈ వయ్యారి.. బాలీవుడ్ లో టాప్ హీరోయిన్స్ సరసన నిలిచింది. స్పెషల్ పాటలతో కుర్రకారును ఉర్రూతలూగించింది. మాస్ కమ్యూనికేషన్స్ లో పట్టా పొందిన ఈ అమ్మడు.. కొన్నాళ్లపాటు రిపోర్టర్ గా శ్రీలంకలో పనిచేసింది. ఆ తర్వాత మోడలింగ్ తర్వాత గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2006లో మిస్ యూనివర్స్ శ్రీలంక కీరిటాన్ని గెలుచుకుంది. ఆ తర్వాత 2006లో మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొంది. మర్డర్ 2 సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అపడుగుపెట్టింది. రేస్ 2 చిత్రంలో నటించి మెప్పించింది. అతి తక్కువ సమయంలోనే బాలీవుడ టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. స్పెషల్ పాటలలో తనదైన స్టెప్పులతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే ఇతర రియాల్టీ షోలలోనూ నటించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం నెట్టింట గ్లామర్ ఫోజులతో కుర్రకారుకు మెంటలెక్కిస్తోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. విభిన్నమైన నెట్టెడ్ బ్లాక్ డ్రెస్ లో తలకిందులుగా ఫొటోలకు ఫోజులిచ్చింది. జాక్వెలిన్ ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్.

# Varsha Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును..

వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

